మన.. ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం...

PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 277 | శుక్రవారం 06-11-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-

B9 NEWS నిజం - మా ఇజం

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో వెలువెడుతున్న మన ప్రజా పక్షం దినపత్రిక

దినపత్రిక లో పనిచేయుటకు

స్టాఫ్ రిపోర్టర్స్

మండలాల వారిగా రిపోర్టర్స్

అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత ఇవ్వబడును.

కాంటాక్ట్: 9063299910,7207808087



'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్
- విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న 2
- బీజేపీ-కాంగ్రెస్ మధ్య అవగాహన ఉందని ఆరోపణ

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని



భారీగా పెట్టుబడులు పెడతారనే విశ్వాసం ఉంది

2

దీపావళి సందర్భంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని తెలంగాణవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయించిందని మంత్రులు తెలిపారు.

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి వెల్లడించారు. ప్రపంచ దేశాలతో పోటీపడేలా పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నామని, గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు సీనియర్ మంత్రులకు బాధ్యతలు అప్పగించామని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా భారీగా పెట్టుబడులు పెడతారనే విశ్వాసం ఉందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి

దీపావళి సందర్భంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని తెలంగాణవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 2,25,000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, నిర్మాణం పూర్తయిన అన్ని ఇళ్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని వెల్లడించారు. నవంబర్ 7 నుంచి 9 వరకు కొడంగల్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని, నవంబర్ 9న కొడంగల్‌లో



వాస్తవ నిర్బంధ సమయం నుంచే

24 గంటల లెక్క

- అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క..
- అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన! 2
- అధికారిక అరెస్టు నమోదు సమయం ప్రాతిపదిక కాదన్న సుప్రీం
- ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని సూచన
- గడువు దాటితే వెంటనే విడుదల చేయాలని స్పష్టీకరణ
- అసలు నిర్బంధ సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సూచన

మన ప్రజాపక్షం,ఢిల్లీ

అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలన్న రాజ్యాంగ నిబంధనపై సుప్రీంకోర్టు కీలక వివరణ ఇచ్చింది. పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసిన సమయం నుంచి కాకుండా.. వాస్తవంగా నిర్బంధించిన క్షణం నుంచే లెక్కించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించి అదుపులోకి తీసుకున్న సమయమే ఈ గడువుకు ప్రాతిపదిక అని తేల్చిచెప్పింది.త్రిపురలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నలుగురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక తీర్పు

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

: రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్

- అయ్యప్ప సొసైటీ అక్రమ కట్టడాలపై సర్వేకు కవిత డిమాండ్ 2
- కాంగ్రెస్ వచ్చాక 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపణ
- సీఎం సోదరులే డబ్బులు దండుకుంటున్నారని వ్యాఖ్య



మన ప్రజాపక్షం,హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



2

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి శ్రీధర్ బాబు

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు

మరో రెండు పథకాలు

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం..
- ఇందిరమ్మ చీరల పంపిణీ 19న ప్రారంభం
- ఇందిరాగాంధీ జయంతి రోజు సిద్దిపేటలో భారీ బహిరంగ సభలో లాంఛనంగా
- మంత్రులకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' బాధ్యతలు
- ఎస్సీలు, ఎస్టీలకు ఇక వేర్వేరుగా కమిషన్లు
- కోర్టులకు 136 పోస్టుల మంజూరు



2

ముగిసిన పోలింగ్.. రేపు కౌంటింగ్

- ఏపీలో ముగిసిన జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ 2
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ
- ప్రాథమిక అంచనాల ప్రకారం 65-68% పోలింగ్ నమోదు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు



మన ప్రజాపక్షం,అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం



2

కొడంగల్‌లో రేపటి నుంచి సీఎం పర్యటన

- 3 రోజులపాటు పలు కార్యక్రమాలకు హాజరు
- 9,053 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భవనాల ప్రారంభోత్సవాలు
- 9న హకీంపేటలో రైతు సభ..
- విస్తృత ఏర్పాట్లు

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది

రాహుల్ గాంధీ



2

ఇటీవల కొల్హాపుర్‌లో జరిగిన గోకుల్ మిల్క్ కోఆపరేటివ్ ఎన్నికల్లో తీర్పును తారుమారు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది.

మన ప్రజాపక్షం,ఢిల్లీ

మహారాష్ట్రలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇటీవల కొల్హాపుర్‌లో జరిగిన గోకుల్ డెయిరీ కోఆపరేటివ్ ఎన్నికల్లో ప్రజా తీర్పును తారుమారు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించింది. డైరెక్టర్ల బోర్డులో మెజారిటీని దక్కించుకోవడానికి ఎన్నికల తర్వాత నిబంధనలను మార్చిందని దుయ్యబట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు.

13 స్థానాల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

రాహుల్‌కు అమిత్ షా సవాల్!



2

మన ప్రజాపక్షం,ఢిల్లీ

ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా

- పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ
- పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ
- రాహుల్ విదేశీ పర్యటనల వివరాలు వెల్లడించాలని డిమాండ్

All are Continues Second Page

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది

మొదటి పేజీ తరువాయి

మరోవైపు, ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా చేసిన ఎక్స్ పోస్టు రాహుల్ గాంధీ ట్యాగ్ చేశారు. అందులో, ఒక ఎన్నిక ముగిసిన తర్వాత, ఫలితం నచ్చలేదనే కారణంతో ప్రభుత్వం నిబంధనలను ఎలా మారుస్తుందని ఖేడా ప్రశ్నించారు. ప్రతిపాదిత మార్పులపై ఆయన మహారాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాన్ని, సహకార సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడటానికి తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నట్లు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

'తీర్పును తారుమారు చేసే అవకాశం ఉంది'

ఎన్నికైన బోర్డును సజావుగా పనిచేయనివ్వకుండా, మహారాష్ట్ర క్యాబినెట్ బుధవారం ఒక కొత్త ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని పవన్ ఖేడా ఆరోపించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మినహాయించి రూ. 500 కోట్లకు పైగా వార్షిక టర్నోవర్ ఉన్న సహకార సంస్థల మేనేజింగ్ కమిటీల్లో ఐదుగురు ప్రభుత్వ నామినేటెడ్ సభ్యులను నియమించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇందులో నలుగురు సభ్యులకు ఓటు వేసే హక్కును కూడా కల్పించిందని పేర్కొన్నారు. దీని ద్వారా ఎన్నికల లెక్కలను మార్చి, పాల ఉత్పత్తిదారుల తీర్పును తారుమారు చేసే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు.ఇదిలా ఉండగా, సామాజిక సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్‌కు బదులుగా ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగిస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది. 'ఓట్ల చోరీ' అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు కథ 'హక్కుల చోరీ' అని పేర్కొంది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ, ఇకపై తమ మంత్రిత్వ శాఖ పరిధిలోని సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలను పొందాలంటే, బయోమెట్రిక్ ధ్రువీకరణతో పాటు ఓటరు గుర్తింపు కార్డు నంబర్ కూడా తప్పనిసరి అని పేర్కొన్నట్లు సమాచారం. అయితే, గత కొన్ని రోజులుగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పలుమార్లు ఇలాగే చెప్పారని, సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్ స్థానంలో ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగిస్తామంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. ఇది మోదీ ప్రభుత్వ అధికారిక విధానమేనా? అని ప్రశ్నించారు.

అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా
తీర్చిదిద్దడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గురువారం గచ్చిబౌలిలో తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ – 2026 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో అంతర్జాతీయ పోటీలు కొనసాగుతున్నాయి. నవంబరు 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ పోటీల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని, ప్రసంగించారు. క్రీడారంగ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా తాము చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటే క్రీడాకారులకు తమ ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దేశ, రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను పెంచే క్రీడాకారులకు అన్నివిధాలా ప్రోత్సాహం కల్పిస్తామని స్పష్టం చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

కొడంగల్‌లో రేపటి నుంచి
సీఎం పర్యటన

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. శనివారం నుంచి మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రూ.9,053 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతోపాటు పలు భవనాలను ఆయన ప్రారంభించనున్నారు. శనివారం (7వ తేదీ) ఉదయం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోలను సీఎం ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమవుతారు. అక్కడి నుంచి కొడంగల్ చేరుకుని, రాత్రి అక్కడే బస చేస్తారు. ఆదివారం(8వ తేదీ) ఉదయం మళ్లీ హకీంపేట చేరుకుని స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారు. సీఎం జన్మదినం సందర్భంగా కొడంగల్‌లోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి వేడుకల్లో పాల్గొంటారు. సీఎం పర్యటన సందర్భంగా మొత్తం రూ.9,053 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.రూ.5,060 కోట్లతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2, ఎస్‌డీఎఫ్ కింద రూ.1,410 కోట్లతో 223 బీటీ రోడ్లు, రూ.2,100 కోట్లతో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం ఫేజ్-2 పనులు, రూ.118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, రూ.41.83 కోట్లతో కొడంగల్, కోస్గి, మద్దూర్‌లో ఆధునిక బస్టాండ్‌లు, తిమ్మారెడ్డిపల్లిలో రూ.4.45 కోట్లతో గురులోక్ మసంద్ ప్రణభు మందిరం అభివృద్ధి, రూ.5.10 కోట్లతో కొడంగల్ నిరంజన మఠం అభివృద్ధి, రూ.20 కోట్లతో మద్దూర్‌లో ఎన్‌ఏసీ స్కిల్ డెవల్‌పమెంట్ సెంటర్, రూ.59.30 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.10కోట్లతో హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో టూరిజం హోటల్, రూ.20కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్, రూ.123 కోట్లతో కొడంగల్ వ్యవసాయ కళాశాల భవనం, రూ.81కోట్లతో ఎకో పామ్ ఆయిల్ కంపెనీ నిర్మాణం తదితర పనులకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే, రూ.46.08 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 10 ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు. 9 తేదీ రాత్రి 7 గంటల వరకు హకీంపేటలో నిర్వహించే భారీ రైతు బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభకు రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, మేడ్చల్ జిల్లాల నుంచి 50వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

అయ్యప్ప సొసైటీపై
సర్వే చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తారని హెచ్చరించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు, టీడీఆర్ అక్రమ దందాలు తప్ప సీఎం రేవంత్‌కు మరేమీ కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఈ వ్యవహారంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు జరగవని, అక్కడ ఇళ్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కవిత సూచించారు. గురుకుల ట్రస్ట్ భూములపై గతంలో తాము ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. ఇదే సొసైటీలో నారాయణ, చైతన్య వంటి విద్యాసంస్థలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపైనా కవిత స్పందిస్తూ, ఆయన కేవలం రాజకీయాలు మాట్లాడి వెళ్లారని, రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై స్పందించలేదని విమర్శించారు.

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

మొదటి పేజీ తరువాయి

స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు.దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు.వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

ముగిసిన పోలింగ్..
రేపు కౌంటింగ్

మొదటి పేజీ తరువాయి

పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు.మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు గురువారం పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు.పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ-పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు.ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు.'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు.

వాస్తవ నిర్బంధ సమయం నుంచే
24 గంటల లెక్క

మొదటి పేజీ తరువాయి

వెలువరించింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టత ఇచ్చింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(2) ప్రకారం అరెస్టయిన వ్యక్తిని ప్రయాణానికి అవసరమైన సమయాన్ని మినహాయించి 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలి. మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా అంతకుమించి నిర్బంధంలో ఉంచడానికి వీల్లేదు.సోదాలు, స్వాధీనం ప్రక్రియ పూర్తయ్యాక పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసినప్పటి నుంచే 24 గంటల గడువు ప్రారంభమవుతుందని భావించడం చట్టవిరుద్ధమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది.వాస్తవంగా నిర్బంధించిన సమయం నుంచి 24 గంటలు దాటినా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచకపోతే సంబంధిత వ్యక్తిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ గడువును లెక్కించేటప్పుడు అరెస్టు చేసిన ప్రాంతం నుంచి మేజిస్ట్రేట్ కోర్టుకు చేరుకోవడానికి పట్టే ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని స్పష్టం చేసింది.అంతేకాదు, 24 గంటల్లోగా కోర్టు ఎదుట హాజరుపరిచినంత మాత్రాన నిర్బంధం చట్టబద్ధమైనట్లు కాదని ధర్మాసనం తెలిపింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్-ఎస్)లోని సెక్షన్ 58 ప్రకారం.. కేసు పరిస్థితులకు అనుగుణంగా నిర్బంధ సమయం సహేతుకంగా ఉండేలా దర్యాప్తు సంస్థలు చూసుకోవాలని పేర్కొంది.నిందితుడిని తమ ఎదుట హాజరుపరిచినప్పుడు అతడి స్వేచ్ఛకు భంగం కలిగించిన అసలు తేదీ, సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజ్యాంగం నిర్దేశించిన 24 గంటల గడువు పాటించారా? లేదా? అన్నది స్వతంత్రంగా పరిశీలించాలని సూచించింది. నిర్బంధం సహేతుకమైన సమయాన్ని మించిందని భావిస్తే తదుపరి రిమాండ్‌కు అనుమతి నిరాకరించే అధికారం మేజిస్ట్రేట్‌కు ఉంటుందని స్పష్టం చేసింది.

భారీగా పెట్టుబడులు పెడతారనే
విశ్వాసం ఉంది

మొదటి పేజీ తరువాయి

భారీ రైతు బహిరంగ సభ నిర్వహిస్తారని, ఈ సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.తెలంగాణలో ప్రస్తుతం ఉన్న ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రద్దు చేసి, ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించిందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ యాక్ట్, 2003ను రద్దు చేసేందుకు ఆమోదం తెలిపిందని, ప్రతి కమిషన్‌లో ఒక చైర్మన్, ఐదుగురు సభ్యులు ఉంటారని, ఎస్సీ, ఎస్టీల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని వెల్లడించారు.తెలంగాణ సర్వే, సరిహద్దుల చట్టం, 1923లోని సెక్షన్ 12(ఏ) సవరణ ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. సర్వే, సరిహద్దులకు సంబంధించి జారీ చేసే నోటీసులపై అప్పీల్ చేసుకునే కాలపరిమితిని 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని వెల్లడించారు.

మరో రెండు పథకాలు

మొదటి పేజీ తరువాయి

ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. త్వరలో మరో రెండు పథకాలను అమల్లోకి తీసుకురానుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీ పథకాలను ప్రారంభించాలని నిర్ణయించింది. సిద్దిపేటలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి.. సభా వేదిక నుంచి వీటిని ప్రారంభించనుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల జీవిత బీమా వర్తించేలా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని ప్రభుత్వం గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతోపాటు ఇందిరమ్మ చీరల పంపిణీ పథకాన్ని కూడా 19న ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం రాత్రి క్యాబినెట్ భేటీ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ నెల 20 నుంచి 30 వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికీ వెళ్లి.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులను స్వీకరిస్తాయి. తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వాటిని స్వీకరిస్తారు. అనంతరం ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల జీవిత బీమాను వర్తింపజేస్తారు. కాగా, ఇందిరమ్మ చీరలను మొదటి విడత కింద ఇప్పటికే పంపిణీ చేశామని మంత్రి పొంగులేటి చెప్పారు. రెండో విడతను సిద్దిపేటలో లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు.

పెద్దకొత్తపల్లి,కోడేరు మండలాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దు

రెండోవ విడత వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతకు పరిష్కారం

జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాల నుంచి ఇతర మండలాల్లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల డిప్యూటేషన్లను రద్దు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ.రమేష్ కుమార్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూమండలాల్లో పాఠశాలల వారీగా ఉపాధ్యాయుల అవసరాలను గుర్తించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను గుర్తించి, ఆయా పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయులను రెండో విడత వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియ ద్వారా కేటాయించినట్లు తెలిపారు.పాఠశాలల్లో ఉపాధ్యాయుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులను సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా ఈ చర్యలు చేపట్టినట్లు డీఈఓ తెలిపారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ద్వారా పాఠశాలల్లో బోధనకు సంబంధించిన అవసరాలను తీర్చేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాల నుంచి ఇతర మండలాలకు డిప్యూటేషన్‌పై వెళ్లిన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దు చేయడంతో పాటు, పెద్దకొత్తపల్లి మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల అవసరాలను రెండో విడత వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా భర్తీ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ స్పష్టం చేశారు.

గడువులోగా దరఖాస్తుల పరిశీలన, అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పిస్తాం

నాగర్ కర్నూల్ జిల్లాలో 38,377 మంది పట్టభద్రుల ఓటర్ల నమోదు

80 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్





నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, అర్హులైన పట్టభద్రుల దరఖాస్తులను నిబంధనల ప్రకారం గడువులోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆమోదించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ పురోగతి, దరఖాస్తుల పరిశీలన, అర్హులైన ఓటర్ల నమోదు తదితర అంశాలపై గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్ బి చేన్నయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ పురోగతిని, ఇప్పటివరకు నమోదైన ఓటర్ల వివరాలను, దరఖాస్తుల పరిశీలన స్థితిని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వివరించారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు మొత్తం 38,377 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. నమోదైన దరఖాస్తుల్లో సుమారు 80 శాతం దరఖాస్తులను పరిశీలించి ఆమోదించడం జరిగిందన్నారు. ఇంకా 1,426 మంది పట్టభద్రుల దరఖాస్తులను పరిశీలించాల్సి ఉందని, వాటిని కూడా నిర్దేశిత గడువులోగా పరిశీలించి అర్హతల ఆధారంగా ఓటర్లుగా నమోదు చేసేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతోందని వివరించారు.పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదుకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుదారులు సమర్పించిన విద్యార్హత ధ్రువపత్రాలు, ఇతర వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత ఉన్నవారి దరఖాస్తులను ఆమోదిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించి నకిలీ ధ్రువపత్రం సమర్పించినట్లు వచ్చిన ఫిర్యాదుపై కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి జిల్లా కలెక్టర్ తీసుకెళ్లారు.ఈ ఫిర్యాదును పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వివరించారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో 12539 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం జరిగిందని ఇంకా 310 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో 9329 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం జరిగిందని ఇంకా 128 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 7041 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం జరిగిందని ఇంకా 290 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో 9468 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం జరిగిందని ఇంకా 698 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని అన్నిటిని నిర్దేశిత గడువులోగా పూర్తిచేసేలా జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.మొత్తంగా జిల్లాలో 1,426 దరఖాస్తులు పరిశీలనకు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు అర్జున, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, ఎన్నికల డిటీ కల్పన తదితర అధికారులు పాల్గొన్నారు.

గౌతంపల్లిలో భూ రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తెలకపల్లి మండలం గౌతంవల్లి గ్రామంలో కొనసాగుతున్న నీటిపారుదల కాల్వలకు సంబంధించిన భూ రీ సర్వే ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో భూ రీ సర్వే పనుల పురోగతి, భూముల వివరాల నమోదు, రైతులకు సంబంధించిన భూ రికార్డుల స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ సర్వే ప్రక్రియలో భాగంగా రైతుల భూములతో పాటు ప్రభుత్వ భూములు, రైతుల నుంచి స్వీకరించిన నీటిపారుదల భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటూ, సర్వే ప్రక్రియ ఏ మేరకు పూర్తయింది, ఇంకా ఎన్ని భూముల వివరాలను నమోదు చేయాల్సి ఉంది అనే అంశాలపై ఆరా తీశారు. రైతులకు సంబంధించిన భూముల విస్తీర్ణం, భూముల సరిహద్దులు, భూ రికార్డుల్లో నమోదైన వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న భూముల పరిస్థితిని పరిశీలించారు. భూ రీ సర్వే ద్వారా భూములకు సంబంధించిన వాస్తవ వివరాలను గుర్తించి, రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాల్సిన అవసరాన్ని అధికారులకు వివరించారు.రైతుల భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డుల్లో నమోదైన విస్తీర్ణం, సర్వేలో గుర్తించిన భూముల వివరాలను సమన్వయం చేసుకోవాలని, గ్రామంలో రైతులకు సంబంధించిన



భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. భూముల సరిహద్దులు, విస్తీర్ణం, భూ యాజమాన్యానికి సంబంధించిన వివరాలను జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు.భూ రీ సర్వే సమయంలో రైతులకు సంబంధించిన వివరాలు స్పష్టంగా ఉండేలా చూడాలని, భూముల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భూములకు సంబంధించిన వివరాలపై రైతులకు ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వాటిని పరిశీలించి, సంబంధిత రికార్డులతో సరిపోల్చుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను రైతుల భూముల వివరాలతో సమన్వయం చేసుకుంటూ సర్వే నిర్వహించాలని, భూముల వర్గీకరణలో స్పష్టత ఉండేలా చూడాలని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో భూములకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు.రైతుల నుంచి స్వీకరించిన నీటిపారుదల భూముల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయా భూముల విస్తీర్ణం, సర్వేలో నమోదు చేసిన వివరాలు, భూములకు సంబంధించిన రికార్డుల స్థితిగతులను పరిశీలించారు.నీటిపారుదల భూములకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డుల్లో ఉన్న సమాచారంతో సరిపోల్చుకోవాలని అధికారులకు సూచించారు.భూ రీ సర్వే ప్రక్రియలో భూములకు సంబంధించిన ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో గుర్తించిన భూముల వివరాలు, రికార్డుల్లో నమోదైన వివరాల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని తెలిపారు.రైతుల భూములకు సంబంధించిన వివరాలను నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, భూముల సరిహద్దులు, విస్తీర్ణం, ప్రభుత్వ భూముల వివరాలను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. భూ రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తూ, భూములకు సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయడం ద్వారా భూ రికార్డుల నిర్వహణలో స్పష్టత, కచ్చితత్వం సాధించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.కలెక్టర్ వెంట ఎమ్మార్వో, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, యూనిఫామ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి బ్యాగులు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తీగల సునేందర్, వైస్ చైర్మన్ బాదం రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, వార్డు కౌన్సిలర్ చంద్రకళ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కా రాజు, కౌన్సిలర్లు నిజాం, పడిగే శంకర్, అవంచ మాధవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటా: మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల ఎన్హెచ్ఎం ఉద్యోగులు మంత్రి జూపల్లి కృష్ణారావుతో భేటీ అయ్యారు.గత 24 రోజులుగా కొనసాగుతున్న ఎన్హెచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెపై మంత్రికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఉద్యోగుల తరఫున ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని వెల్లడించారు.ఆరోగ్య శాఖ మంత్రితో ప్రత్యేకంగా చర్చిస్తానని జూపల్లి కృష్ణారావు భరోసా కల్పించారు.నేటి క్యాబినెట్ సమావేశంలోనూ ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను ప్రస్తావిస్తానని తెలిపారు.ఎవరూ అధైర్యపడవద్దని ఉద్యోగులకు మంత్రి సూచించారు.మంత్రి సానుకూల స్పందనపై ఎన్హెచ్ఎం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఏం జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు డా.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలి

ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్,మన ప్రజాపక్షం:చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన వివరాలను సమీక్షించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని ఆదేశించారు.రానున్న రోజుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా జరగాలని, ఎక్కడా నీటి సమస్య రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని బోరుబావుల సమాచారాన్ని సేకరించాలని సూచించారు.జిల్లాలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు మంజూరైన ఇళ్లు, పూర్తయినవి, నిర్మాణంలో ఉన్న ఇళ్ల వివరాలను ఈ సందర్భంగా సమీక్షించారు.అనంతరం విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పీఎం శ్రీ పాఠశాలల నిర్వహణపై సమీక్షించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, వారి సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్లాలని, జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, అనిల్, డిఈఓ భోజన్న, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



దోపిడి వ్యవస్థ నిర్మూలనకై పోరాడుదాం

అమరవీరుల ఆశయ సాధనకై పయనిద్దాం

నిర్మల్,మన ప్రజాపక్షం:
నవంబర్ 1 నుండి 10 వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరపమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపు లోభాగంగా పీఎం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో గల టీఎన్జీవో భవన్లో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ దేశంలోనే పీడిత ప్రజల కోసం తినటానికి తిండి కావాలని ఉండటానికి ఇల్లు కావాలని కట్టుకోవటానికి బట్ట కావాలని పేద ప్రజల కోసం దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంతో తమ అమూల్యమైన లక్ష్యాలనువిడిచి పేద ప్రజల కోసం పోరాడి అసువులు బాసిన ఎంతోమంది అమరవీరులను స్మరించుకొని నివాళి అర్పించారని అమరవీరులు చూపిన బాటలో మనమందరం పయనించాలని వారి ఆశయ సాధన కోసం ఎర్రజెండాను మన భుజాస్కందాలపై ఉన్నదని అమరవీరులు సాధించి పెట్టిన హక్కులను కాపాడుకో కొనుటకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథ నిర్వహిస్తున్న రాజీలేని పోరాటంలో అశేష ప్రజానీకం మమేకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్.రామ లక్ష్మణ్,గంగాధర్, సత్యం,శివలింగం,రాజేశ్వర్,నరేష్, మండల నాయకులు పాల్గొన్నారు.


50 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే పీఆర్సీ ప్రకటించాలి

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేసి చెల్లించాలి

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

పాఠశాల స్కావెంజర్ల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

టీపీటీఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అంకుషావలి



జనగామ, మన ప్రజాపక్షం:
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) బచ్చన్నపేట మండల కమిటీ సర్వసభ్య సమావేశం మండల శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీటీఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అంకుషావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని డిమాండ్ చేశారు. 2023 జూలై నుంచి అమలు కావాల్సిన పీఆర్సీని నేటికీ ప్రకటించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేసి చెల్లించాలి అని, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అన్ని ఆసుపత్రులలో వైద్య చికిత్సలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం దారుణమని, వేతనాలు అందక వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ వేతనాలను విడుదల చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 25ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి, ప్రతి సబ్జెక్టుకు తగిన ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలంటే ప్రాథమిక స్థాయిలోనే చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులను నియమించడంతో పాటు, బోధనేతర పనుల భారాన్ని తగ్గించి ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో బోధనపై దృష్టి సారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సామాజిక భద్రతకు భంగం కలిగిస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మహ్మద్ అంకుషావలి కోరారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి ఎం.కవిత, ప్రధాన కార్యదర్శి ఎస్.గిరీష్, రాజేశ్వరి, డి.నరసింహారెడ్డి,అమీర్, కృష్ణమోహన్, నరసింహ స్వామి, భాస్కర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని గతంలో నమోదైన ఓటర్లు ఫారమ్-6 సమర్పించవచ్చు

ఫారమ్-6 సమర్పించడం వల్ల తప్పుడు డిక్లరేషన్ ఇచ్చినట్లుగా పరిగణించరు

ఓటరు జాబితాలో పేరు చేర్చుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారమ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

జనగామ, మన ప్రజాపక్షం:
ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని గతంలో నమోదైన ఓటర్లు సైతం తమ పేర్లను ఓటరు జాబితాలో చేర్చుకునేందుకు ఫారమ్-6 సమర్పించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో గతంలో ఓటరుగా నమోదైన వారు ఫారమ్-6తో పాటు డిక్లరేషన్ సమర్పించడానికి సంకోచిస్తున్న విషయం ఎన్నికల సంఘం దృష్టికి వచ్చిందని తెలిపారు. గతంలో ఓటరుగా నమోదైనప్పటికీ ప్రస్తుతం ఫారమ్-6 సమర్పిస్తే తప్పుడు డిక్లరేషన్ ఇచ్చినట్లుగా భావించి, ప్రజా



ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 31 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటారనే ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. 01.08.2022 నుంచి అమల్లో ఉన్న ఫారమ్-6లో పేర్కొన్న డిక్లరేషన్ కోరారు. గతంలో ఓటరుగా నమోదైన వారికి వర్తించదని భారత ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని ఏ ఓటరైనా, గతంలో ఓటరు జాబితాలో పేరు ఉన్నా లేకపోయినా, తుది ఓటరు జాబితాలో పేరు చేర్చుకునేందుకు ఫారమ్-6 సమర్పించడానికి అర్హులని తెలిపారు. గతంలో ఓటరుగా నమోదై ఉన్నారనే కారణంతో ఫారమ్-6 సమర్పణను తప్పుడు డిక్లరేషన్‌గా పరిగణించరని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన సూచనల మేరకు, జిల్లాలోని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు ఈ స్పష్టతను ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లు ఎలాంటి సందేహాలు, ఆందోళనలు లేకుండా ఫారమ్-6 సమర్పించి తుది ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని

బిఆర్ఎస్ పార్టీ మంచి నాయకుడిని, ఉద్యమకారుడిని కోల్పోయింది

ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిడుగు మహేష్

జనగామ, మన ప్రజాపక్షం:జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ అకాల మరణం (ఆత్మహత్య) పట్ల ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, లక్ష్మాపురం ఉపసర్పంచ్ పిడుగు మహేష్ తీవ్ర సంతాపం తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మరియు స్థానిక నాయకత్వం ఎల్లప్పుడూ తమ కుటుంబానికి, ఉద్యమకారులకు అండగా నిలిచాయని లక్ష్మణ్ గౌడ్ తరచూ చెప్పేవారని, ఆయన మరణం పార్టీకి మరియు గ్రామ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు.?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా తెలంగాణ ఉద్యమకారులకు ఎటువంటి ఉపాధి కానీ, ఆర్థిక ప్రయోజనాలు కానీ కల్పించకుండా కేవలం కల్లబొల్లి మాటలతో మోసం



చేస్తోందని విమర్శించారు. లక్ష్మణ్ గౌడ్ తన జీవనోపాధి కోసం జేసీబీ కొనుగోలు చేసి పనులు చేసుకుంటుంటే, మట్టి పనుల నెపంతో జేసీబీని పోలీసు స్టేషన్‌లో పెట్టి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేశారని, ఈ ప్రభుత్వ వైఫల్యాలు మరియు ఆర్థిక ఇబ్బందుల వల్లే ఆయన మనస్తాపానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు తమ స్వలాభాల కోసం పదే పదే పార్టీలు మారుస్తూ, ఒక ఉద్యమకారుడి భౌతికకాయం వద్ద కూడా శవరాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో ప్రతాప్ రెడ్డి ఉద్యమకారులను నడిరోడ్డుపై వదిలేస్తే, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, చంద్రారెడ్డి, రమణారెడ్డి, సతీష్ మరియు తదితర స్థానిక బిఆర్ఎస్ నాయకులు ధైర్యాన్ని నింపి వెన్నంటి నిలిచారని గుర్తుచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకత్వంపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని, లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలి

అర్హులైన లబ్ధిదారులకు రుణాలు, సబ్సిడీ పథకాలు చేరాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్,మన ప్రజాపక్షం:
బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రుణ, సబ్సిడీ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బ్యాంకింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు మరింత చొరవ చూపాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందించే రుణాలను అర్హులకు సకాలంలో మంజూరు చేయాలని, తద్వారా ప్రజల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడాలని అన్నారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంలో ప్రతికూల పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయ రుణాలు, ఇతర సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు రైతుల



సంక్షేమం కోసం రూపొందిస్తున్న విధానాలు, పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా రైతులకు మారటోరియం అంశంపై స్పష్టమైన అవగాహన కల్పించి, వారికి అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బీఐ ఏజీఎం రాములు, నాబార్డు డీడీఎం అబ్దుల్ రవూఫ్, వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె శిబిరాన్ని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 రోజులుగా కొనసాగుతున్న సమ్మెకు ఎమ్మెల్యే సంఘీభావం తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఉద్యోగుల సమస్యలను ఇప్పటికే వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాన పనికి సమాన వేతనం, 180 రోజుల ప్రసూతి సెలవులు కల్పించాలని ఉద్యోగులు డిమాండ్ చేసారు. హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేసారు.ప్రజారోగ్య సేవల్లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని మున్సిపల్ చైర్మన్ సునీంద్ర అన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని వెల్లడించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ దామగట్ల కుమార్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు.మహబూబ్‌నగర్-హైదరాబాద్-రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, మేధావులు, పట్టభద్రులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు మున్సిపల్ చైర్మన్ తీగల సునీందర్జాతీయ నాయకులు ధర్మరాజు, పట్టణ అధ్యక్షులు జక్కా రాజు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

మహబూబ్ నగర్,మన ప్రజాపక్షం:
ఈ నెల 10 నుంచి ప్రారంభం కానున్న శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎంను కలిసిన దేవస్థానం కమిటీ ప్రతినిధులు,మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంతో భేటీ అయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.



చిల్డ్రన్ హోంను సందర్శించిన డిఎల్ఎస్ఏ సెక్రటరీ నిహారిక

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాడు నాగర్ కర్నూల్ పట్టణంలోని జ్ఞానేశ్వర వాస్తల్య మందిరం చిల్డ్రన్ హోమ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నిహారిక సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడుతూ వారి యోగ క్షేమాలను తెలుసుకోవడం జరిగింది. వారికి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగారు. వారిచే పాటలు పాడించి వారిని ఉత్సాహపరచడం జరిగింది. జీవితంలో విద్యార్థి దశ అనేది కీలక దశ కాబట్టి అందరూ చక్కగా చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి అని అన్నారు.వారికి ఏమైనా సహాయం కావాలంటే మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు,చిన్నారులు పాల్గొన్నారు.



రఘునాథపల్లిలో విషాదం... మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్ ఆత్మహత్య

మృతదేహానికి తాటికొండ రాజయ్య, పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాళులు

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. రఘునాథపల్లి మండలానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు బొల్లం అజయ్ మణికంఠ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. ఆయన మృతితో రఘునాథపల్లి మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బొల్లం అజయ్ మృతదేహానికి మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అజయ్ మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.



వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఐదు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

ముధోల్,మన ప్రజాపక్షం:
రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సూచించారు.గురువారం ముధోల్ మండలం లోని వడ్తాల, లోకేశ్వరం మండలం లోని కనకాపూర్, అబ్దుల్లాపూర్, ధర్మోరా, పంచగుడి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు.గ్రేడ్ ఎ రకానికి క్వింటాలుకు 2461 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2441 రూపాయల ధర ఉందన్నారు. మార్కెట్ లో ధర తగ్గితే మద్దతు ధర కల్పించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.7 సన్న రకాలకు అదనంగా 500 రూపాయల బోనస్ లభిస్తుందని అన్నారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు తలెత్తిన తరుణంలో ప్రభుత్వం రైతును ఆదుకునేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.రైతు భరోసా నిధులను ప్రభుత్వం సత్వరమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు పలు సమస్యలు విన్నవించారు.వడ్తాల గ్రామంలో గ్రామపంచాయతీ భవనం, మహిళా సమైక్య భవన నిర్మాణాలను ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ పరిశీలించారు.పనులను వేగవేంతం చేయాలని సూచించారు.కనకాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ చిన్న గంగాధర్,దెబ్బడి పోశెట్టిలు అనారోగ్యం బారిన పడటంతో వారిని పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు.

మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో నల్ల నర్సింహులు 33వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



ఎలగందుల కృష్ణ, గుర్రం నాగరాజు, ఏల హరినాథ్, జి. కృష్ణ, సోమ నరసింహాచారి, ఆసర్ల సుభాష్, తుంగ కౌశిక్, సాయన్న, సోమన్న, దిగోజు, కొలిపాక నర్సింహులు, కీర్తి వీరేందర్, బిట్ల శంకర్, జెర్రిపోతుల అబ్బయ్య, సాంబాచారి తదితరులు, వివిధ కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కవులు, కళాకారులు పాల్గొని ఘన నివాళులర్పించారు.


జనగామ, మన ప్రజాపక్షం:
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, విప్లవ పోరాటాల స్ఫూర్తిప్రదాత, ప్రజా హక్కుల కోసం జీవితాంతం పోరాడిన నల్ల నర్సింహులు 33వ వర్ధంతి కార్యక్రమాన్ని మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో జనగామ కన్వీనర్ పిట్టల సత్యం సమక్షంలో గురువారం జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నరసింగరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి మంగళంపల్లి రాజు అధ్యక్షత వహించారు. నల్ల నర్సింహులు విగ్రహానికి పూలమాల వేసి నాయకులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంగళంపల్లి రాజు మాట్లాడుతూ నల్ల నర్సింహులు అన్యాయంపై అలుపెరుగని పోరాటానికి, అణగారిన ప్రజల హక్కుల సాధనకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల విముక్తి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన జీవిత చరిత్రను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.నల్ల నర్సింహులు కుమార్తె అరుణమ్మ, కుటుంబ సభ్యులు, డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ఆయన ధైర్యసాహసాలు, త్యాగనిరతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. మాస్ జనగామ కన్వీనర్ పిట్టల సత్యం మాట్లాడుతూ నల్ల నర్సింహులు చేసిన త్యాగాలు తరతరాలకు ఆదర్శమని, ఆయన ఆశయాలను యువతకు పరిచయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏల సుందర్ మాట్లాడుతూ నల్ల నర్సింహులు ఆశయాలను కేవలం వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. సమాజంలో అసమానతలు తొలగి, పేదలు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిట్టల సత్యం,

తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వ అండ

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తరుపున రూ.5 లక్షల ఆర్థిక సహాయం

ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు - భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారులకు గుర్తింపు.. వారి కుటుంబాలకు ప్రభుత్వ భరోసా..



జనగామ,మన ప్రజాపక్షం:
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు స్వర్గీయ వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్యే మందుల సామేల్, డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ, వైటిడిఏ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కొన్నె గ్రామంలోని వేముల లక్ష్మణ్ గౌడ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. అంతేకాకుండా వేముల లక్ష్మణ్ గౌడ్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలిచింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సేవలు, త్యాగాలను రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి, వారికి తగిన గౌరవం, గుర్తింపు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యమకారులు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వారు చేసిన పోరాటాన్ని ప్రభుత్వం గౌరవిస్తోందని తెలిపారు. వారి కుటుంబాల సంక్షేమం, భద్రత, భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమ అమరవీరులు, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ఉద్యమకారుల కుటుంబాల సమస్యల పట్ల స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, ఉద్యమకారుల త్యాగాల పట్ల తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా, స్వార్థ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, అందువల్లే ఉద్యమకారుల కుటుంబాల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని వారు విమర్శించారు.

డేటా సెంటర్లకు వేల కోట్ల రాయితీలు.. హైదరాబాద్‌కు తాగునీటి, విద్యుత్ ముప్పు!

5,000 మెగావాట్ల ప్రాజెక్టులతో రోజుకు 21.6 కోట్ల లీటర్ల నీటి అవసరం.. సీఎం రేవంత్‌కు ఈఏఎస్ శర్మ లేఖ

నవంబర్ 05, హైదరాబాద్ హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేయనున్న భారీ డేటా సెంటర్ల ప్రాజెక్టులపై నీటి, విద్యుత్ కొరత ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తులో ప్రజలకు తాగునీటి సమస్యతో పాటు విద్యుత్ సరఫరాపై తీవ్ర ఒత్తిడి ఏర్పడే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి డాక్టర్ ఈఏఎస్ శర్మ హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి లేఖ రాస్తూ, రంగారెడ్డి జిల్లాలో అనుమతించిన 5,000 మెగావాట్ల డేటా సెంటర్ల నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి పునఃసమీక్షించాలని కోరారు.డేటా సెంటర్లలోని సర్వర్ల శీతలీకరణ కోసం రోజుకు సుమారు 21.6 కోట్ల లీటర్ల నీరు అవసరమవుతుందని, ఇది దాదాపు 11 లక్షల మంది ప్రజల రోజువారీ తాగునీటి అవసరాలకు సమానమని శర్మ తన లేఖలో పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో ప్రాంతంలో ప్రస్తుతం రోజుకు 750 మిలియన్ గ్యాలన్ల నీటి డిమాండ్ ఉండగా, అందుబాటులో ఉన్నది 600 మిలియన్ గ్యాలన్లు మాత్రమేనని వివరించారు.



ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, పెరుగుతున్న జనాభా నేపథ్యంలో నీటి కొరత మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. షాబాద్ మండలం చందన్‌వెల్లి, కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్, మహేశ్వరం మండలం రావిర్యాల పరిసరాల్లో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లకు నీటి కేటాయింపులపై ప్రశ్నలు లేవనెత్తారు.నీటితో పాటు విద్యుత్ అవసరాలు కూడా ప్రభుత్వానికి సవాలుగా మారనున్నాయని శర్మ హెచ్చరించారు. 5,000 మెగావాట్ల అదనపు విద్యుత్ అవసరం ఏర్పడుతుందని, నిరంతరాయ సరఫరా కోసం భారీగా మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. డేటా సెంటర్లకు ప్రభుత్వం భారీ రాయితీలు కల్పిస్తున్నప్పటికీ, ఆటోమేషన్ కారణంగా స్థానిక యువతకు లభించే ఉద్యోగావకాశాలు పరిమితంగానే ఉంటాయని అభిప్రాయపడ్డారు. కూలింగ్ వ్యవస్థల వల్ల పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల తాగునీరు, గృహ, వ్యవసాయ విద్యుత్ అవసరాలకు ఇబ్బందులు కలగకుండా డేటా సెంటర్ల అనుమతులు, నీటి, విద్యుత్ కేటాయింపులు, రాయితీలపై ప్రభుత్వం సమగ్రంగా పునఃసమీక్షించాలని ఆయన కోరారు.

అమెరికా నిధులు.. పాక్ సంబంధాలు!

సీజేపీ నేతలపై కేంద్రం సంచలన ఆరోపణలు


కాక్రోచ్ జనతా పార్టీ నేతలకు విదేశీ నిధులు అందుతున్నాయన్న జితేంద్ర సింగ్.. ఆరోపణలను ఖండించిన సీజేపీ

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలపై కేంద్ర ప్రభుత్వం సంచలన ఆరోపణలు చేసింది. పార్టీ జాతీయ కన్వీనర్ అభిజీత్ దిప్కేకు అమెరికా నుంచి నిధులు అందుతున్నాయని, మరో నేత అశుతోష్ రాంకాకు పాకిస్థాన్ రాజకీయ నాయకులతో సంబంధాలు ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ఆరోపించారు. నీట్ అక్రమాలు, ఎన్నికల సంఘం వ్యవహారాలపై ఉద్యమాలు చేపట్టిన సీజేపీ నేతలను లక్ష్యంగా చేసుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.విదేశాల్లోని భారత్ వ్యతిరేక సంస్థలు, ఎన్జీవోల నుంచి సీజేపీ నేతలకు నిధులు అందుతున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. అభిజీత్ దిప్కేకు అమెరికాలోని దాతల నుంచి, అశుతోష్ రాంకాకు పాకిస్థానీ రాజకీయ నాయకుల నుంచి డబ్బులు అందుతున్నాయని ఆరోపించారు. విదేశీ నిధులతో పనిచేసే సంస్థలు, ఇతర శక్తులు వీరిని ప్రభావితం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు.కేంద్ర మంత్రి ఆరోపణలను సీజేపీ తీవ్రంగా ఖండించింది. ఉన్నత పదవుల్లో ఉన్నవారు ఆధారాలు లేకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడంపై ప్రశ్నలు లేవనెత్తింది. మరోవైపు



అశుతోష్ రాంకా వ్యంగ్యంగా స్పందిస్తూ, దేశంలో పేపర్ లీకులు, పాఠశాలల దుస్థితి, ఓట్ల చోరీ, నిరుద్యోగ సమస్యలకు కూడా పాకిస్థానే కారణమా అంటూ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణలపై రాజకీయంగా చర్చ మొదలైంది.


తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



జనగామ, మన ప్రజాపక్షం:జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ ఇటీవల ఆర్థిక భారం, సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విషాదకర సంఘటనపై తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు.?పరామర్శ అనంతరం చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ, లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి తమ ఫోరం తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉద్యమ సమయంలో నాయకుల వెనుక జెండాలు మోసి, పార్టీల కోసం కష్టపడిన ఉద్యమకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రాజకీయ పార్టీలు పట్టించుకోకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన ఉద్యమకారుల త్యాగాల వల్లనే ఇవాళ నాయకులు పదవుల్లో ఉన్నారని గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ, లక్ష్మణ్ గౌడ్ కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ కాకుండా పర్మనెంట్ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అలాగే కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం, లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ?చివరగా, ఎటువంటి కష్టాలు వచ్చినా ఉద్యమకారులు ఎవరూ కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని, చావు దేనికీ పరిష్కారం కాదని, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకై పోరాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్, జనగామ జిల్లా అధ్యక్షులు గుజ్జుక రాజు, జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ కడింగుల బాలకృష్ణ, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈగం శ్రీనివాస్, జనగామ జిల్లా కార్యదర్శి బోడ రమేష్ నేత, లింగాల గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చౌదర్పల్లి శేఖర్, నారగోని లింగమూర్తి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాష్ట్ర కార్యదర్శి కందికట్ల జయ, మహిళా నాయకురాలు గంగా భవాని, జనగామ మండలం అధ్యక్షులు బొల్లం భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు తిప్పారపు ఆనంద్, రాష్ట్ర సెక్రెటరీ సంజీవరెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దయానంద్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామల, రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, జనగామ పట్టణ అధ్యక్షులు మేకల మహేష్, ఏనుగుతల సోమేశ్వర్, గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

ధరల భారం.. పెండింగ్ బిల్లుల శాపం

అప్పుల ఊబిలో పల్లె ప్రెసిడెంట్లు
పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కూడా కట్టలేకపోతున్నాం
గ్రామ సర్పంచుల కన్నీటి ఆవేదన



నిర్మల్,మన ప్రజాపక్షం:
పల్లెల్లో ప్రగతి ముళ్లబాటగా మారింది. ఊరి బాగు కోసం చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా, అప్పులు తెచ్చి మరీ పనులు చేసిన సర్పంచులు ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. “గ్రామ సభల ఆమోదంతో అభివృద్ధి పనులైతే చేసేశాం.. కానీ చేసిన పనులకు బిల్లులు రాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఊపిరాడటం లేదు” అంటూ పలువురు సర్పంచులు తమ అంతర్గత ఆవేదనను వెళ్లగక్కుతున్నారు.

ముందు నుయ్యి.. వెనుక గొయ్యి

గ్రామాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర పనులను నిలిపివేస్తే కలెక్టర్లు, ఉన్నతాధికారుల నుండి నోటీసులు వస్తాయనే భయం.. పోనీ సొంత డబ్బులు పెడదామంటే చేతిలో నిల్వ లేని పరిస్థితి. దీంతో చాలా మంది సర్పంచులు అటు పరువు కాపాడుకోవడానికి, ఇటు ఊరి అవసరాలు తీర్చడానికి వడ్డీ వ్యాపారుల దగ్గర భారీ వడ్డీలకు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేశారు. అయితే, నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడంతో ఆ అప్పులపై చక్రవడ్డీలు పెరిగిపోయి సర్పంచులు దిక్కుతోచని స్థితికి చేరుకున్నారు.

సర్పంచుల ప్రధాన డిమాండ్లు ఇవే

గతంలో చేసిన మౌలిక వసతుల పనులకు సంబంధించిన నిధులను వెంటనే అకౌంట్లలో జమ చేయాలి.ఆర్థిక సంఘం నిధులను ఎలాంటి కోతలు లేకుండా నేరుగా పంచాయతీల సొంత ఖాతాలకే కేటాయించాలి.అత్యవసర నిధుల కేటాయింపు కింద పారిశుద్ధ్యం, డ్రైనేజీ క్లీనింగ్ వంటి రోజువారీ పనులకు ముందస్తు నిధులు (అడ్వాన్స్ గ్రాంట్లు) మంజూరు చేయాలి.

చర్యలు లేకుంటే పల్లె పాలన స్తంభన

ఒకప్పుడు పల్లెల్లో సర్పంచ్ పదవి అంటే ఎంతో గౌరవం, ప్రతిష్ట. కానీ ఇప్పుడు అప్పులపాలై, సమాజంలో తలదించుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని సర్పంచుల సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా పెండింగ్ బిల్లుల నిధులు విడుదల చేయకపోతే, గ్రామాల్లో పాలన పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

భద్రత, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్,మన ప్రజాపక్షం:
రానున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాసరతో పాటు జిల్లాలోని పుష్కర ప్రాంతాల్లో భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు ఆచరించేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృతంగా పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, స్పష్టమైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ల వద్ద నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడంతో పాటు, భక్తులకు మార్గనిర్దేశం చేసేందుకు అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులతో పాటు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి కూడా అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు.భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కర ప్రాంతాల్లో అవసరమైన అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్బీ ఈఈలు సందీప్, సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు స్వయం ఉపాధి
శిక్షణ అందించేలా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్,మన ప్రజాపక్షం:
గ్రామీణ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం (ఆర్ఎస్ఈటీఐ) ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామ సమీపంలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, భవన సదుపాయాలు, ఖాళీ స్థలాలు, శిక్షణ తరగతుల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులను పరిశీలించారు. కేంద్రం ఏర్పాటుకు కల్పించాల్సిన సదుపాయాలపై అధికారులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించి, వారికి స్వయం ఉపాధి మార్గాలను చూపడమే ఆర్ఎస్ఈటీఐ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువత శిక్షణను సద్వినియోగం చేసుకుని సొంతంగా ఉపాధి పొందేలా నాణ్యమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణకు వచ్చే వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, మహిళా శిశు వికాస కేంద్ర మేనేజర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్

జనగామ, మన ప్రజాపక్షం:
గురువారం జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, మన ప్రజాపక్షం:
గురువారం నాడు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, నెలవారీ తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల నిల్వకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్,మన ప్రజాపక్షం:
ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన ఔషధాలను వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) భవనంలో నిల్వ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని టగుల్జార్ మార్కెట్ ఏరియాఊ వైద్య విధాన పరిషత్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వైద్య కళాశాల అనాటమీ విభాగంలో నిల్వ ఉంచిన ఔషధాలను అవసరాలకు అనుగుణంగా టీవీవీపీ భవనానికి తరలించాలని సూచించారు. ఔషధాల అవసరం, ప్రాధాన్యత ఆధారంగా క్రమబద్ధంగా నిల్వ చేయాలని, వాటి సరఫరా, నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు.ఔషధాలు పాడవకుండా సురక్షితమైన ప్రదేశంలో భద్రపరచాలని, నిల్వ కేంద్రానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డీసీహెచ్ఎస్ కాశీనాథ్, అధికారులు సౌమ్య, వంశీ మాధవ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ భవన నిర్మాణాల వ్యవహారం

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అక్రమ భవన నిర్మాణాల వ్యవహారం... హై కోర్టులో కేసు వేసిన సామాన్యుడు!





WP.No.26892 of 202

STATUS QUO

- హైకోర్టు మొట్టికాయలు వేసినా కూడా ఆగని అక్రమ నిర్మాణాలు!
- స్టేటస్ కో ఉన్నా కూడా యదేచ్ఛగా అక్రమ నిర్మాణం చేపడుతున్న శోభ ఆప్టికల్స్ యాజమాన్యం?
- అక్రమ భవన నిర్మాణాలకు రాజకీయ నాయకుల అండదండలు!
- మున్సిపల్ అధికారులకు ముడుపులు ముట్టినట్టేనా?
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం.. శోభ ఆప్టికల్స్ యాజమాన్యంపై హై కోర్టులో కేసు వేసిన సామాన్యుడు!

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతుంది. మున్సిపాలిటీ పరిధిలో పలువురు రాజకీయ నాయకుల అండదండలతో కొందరు బడాబాబులు మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అనే ధీమాతో ఎన్నో అక్రమ భవన నిర్మాణాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మున్సిపల్ అధికారులు సైతం పట్టణంలో ఎన్నో అక్రమ భవన నిర్మాణాలు వెలుస్తున్నప్పటికి తమకేం పట్టనట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని జిల్లా కేంద్రంలో పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఈ అక్రమ భవన నిర్మాణాలు చేపడుతున్న వారికి కొందరు రాజకీయ నాయకులు కూడా వత్తాసు పలకడం చాలా విడ్డూరంగా ఉందని పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

హైకోర్టు మొట్టికాయలు వేసినా కూడా ఆగని అక్రమ నిర్మాణాలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ మెయిన్ రోడ్డులో మున్సిపల్ అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా యదేచ్ఛగా భవన నిర్మాణం చేపడుతున్న శోభ ఆప్టికల్స్ యాజమాన్యంపై పట్టణానికి చెందిన ఓ సామాన్యుడు రాష్ట్ర ప్రధాన న్యాయస్థానంలో కేసు వేయగా ఆ అక్రమ భవన నిర్మాణాన్ని ఆపాలంటూ రాష్ట్ర హై కోర్టు ఏకంగా ఆ యాజమాన్యానికి మొట్టికాయలు వేసినప్పటికి తూ తూ మంత్రంగా కొన్నిరోజులు ఆ భవన అక్రమ నిర్మాణాన్ని ఆపినట్టు వ్యవహరించి మరల కొన్నిరోజుల తర్వాత శోభ ఆప్టికల్స్ యాజమాన్యం ఆ అక్రమ భవన నిర్మాణం యదేచ్ఛగా కొనసాగిస్తుండటం చూసిన పట్టణవాసులు ముక్కున వేలేసుకోవడం వారి వంతయిందని చర్చించుకుంటున్నారు.

స్టేటస్ కో ఉన్నా కూడా యదేచ్ఛగా అక్రమ నిర్మాణం చేపడుతున్న శోభ ఆప్టికల్స్ యాజమాన్యం

స్టేటస్ కో (కోర్టు ద్వారా వివాదం పరిష్కరించబడే వరకు యథాస్థితిని కొనసాగించండి) ఉన్నప్పటికీ పట్టణంలోని శోభ ఆప్టికల్స్ యాజమాన్యం మాత్రం ఈ కోర్టు తీర్పులు, మార్పులు తమను ఏమి చేయలేవు అని కోర్టు ఇచ్చిన నియమాలను సైతం తుంగలో తొక్కి తమకు చెందిన అక్రమ భవన నిర్మాణాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తుండటం కోర్టు తీర్పును కూడా లెక్కచేయడం లేదంటూ పలువురు గుసగుసలాడుకుంటున్నారు.ఈ భవనానికి చెందిన అక్రమ నిర్మాణ వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నది అని అది పరిష్కరించే వరకు కోర్టు ఇచ్చిన తీర్పును పాటించాలని ఏకంగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికి ఆ తీర్పును లెక్కచేయకపోవడం కొసమెరుపు.

అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకుల అండదండలు!

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ అనుమతులకు విరుద్ధంగా బడాబాబులు నిర్మించిన అక్రమ భవనాలకు మరియు మున్సిపల్ అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలకు ఏకంగా జిల్లా, రాష్ట్ర రాజకీయనాయకులు అందండలున్నట్టు జిల్లా కేంద్రంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు, అనుమతులకు విరుద్ధంగా కొందరు నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలపై పట్టణానికి చెందిన కొందరు సామాన్యులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా, ఆ అక్రమ భవన నిర్మాణ యజమానులు కొందరు రాజకీయ నాయకుల ద్వారా బేరసారాలు ఆడటం కొసమెరుపు. కొందరు రాజకీయ నాయకులయితే ఏకంగా అక్రమ భవన నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన వారిని బెదిరించినట్టు కూడా తెలిసింది. కొందరు రాజకీయ నాయకులు మాత్రం డబ్బులు ఆశచూపి ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని కోరినట్టు కూడా తెలిసింది. మొత్తం మీద అక్రమ భవన నిర్మాణాలు చేపట్టే వారికి రాజకీయ నాయకులు అండదండలు మెండుగా ఉన్నాయని పట్టణంలో పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డులో ఉన్న సింధు స్కిన్ కేర్ ఉ కాన్సర్ ఆసుపత్రి యాజమాన్యం నివాస గృహం కోసం అనుమతులు తీసుకొని ఆ భవనంలో ఏకంగా ఆసుపత్రి నిర్వహించడం కొసమెరుపు. ఆ భవనానికి ఎలాంటి పార్కింగ్ సౌకర్యం లేకపోవడమే కాకుండా వ్యాపార సముదాయంగా మార్చుకొని ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ – బిజినపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న 'బజాజ్ ఎలక్ట్రానిక్స్' భవనం కూడా కేవలం నివాస గృహం కోసం మాత్రమే అనుమతులు తీసుకుని వ్యాపార సముదాయంగా మార్చి ఆ భవన యాజమాన్యం లక్షల రూపాయల అద్దె వసూలు చేయడం గమనార్హం. ఇదే కాకుండా పట్టణంలో ఆర్టీసీ డిపో ఎదురుగా ఎలాంటి సెల్లార్ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నట్టు పట్టణంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఇలాంటి పలు అనుమతులు లేని, అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న, వ్యాపార సముదాయాలు నడుపుతున్న వారిపై పట్టణానికి చెందిన పలువురు సామాన్యులు ఫిర్యాదు చేసినప్పటికి వారికి పలువురు రాజకీయ నాయకుల అండదండలు ఉండటంతో మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని పట్టణంలో పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

మున్సిపల్ అధికారులకు ముడుపులు ముట్టినట్టేనా?

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలపై, అదేవిధంగా పలు వ్యాపార సముదాయాలపై పలువురు సామాన్యులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా మున్సిపల్ అధికారులు ఆ అక్రమ నిర్మాణాలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకపోవడం, అదేవిధంగా ఆ అక్రమ భవనాలకు, వ్యాపార సముదాయాలకు చెందిన యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా మున్సిపల్ అధికారుల తీరు చూస్తుంటే ఆ అక్రమ భవన నిర్మాణలకు చెందిన యజమానుల నుండి మున్సిపల్ అధికారులకు ఏమైనా ముడుపులు ముట్టాయేమో అనే అనుమానం కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం.. శోభ ఆప్టికల్స్ యాజమాన్యంపై హై కోర్టులో కేసు ఫైల్ చేసిన సామాన్యుడు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ ప్రధాన రహదారిలో మున్సిపల్ అనుమతులకు విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా అక్రమ భవన నిర్మాణం చేపడుతున్న శోభ ఆప్టికల్స్ యాజమాన్యం మరియు ఆ అక్రమ భవనంపై పట్టణానికి చెందిన ఓ సామాన్యుడు ఫిర్యాదు చేయగా, మున్సిపల్ అధికారులు తూ తూ మంత్రంగా నోటీసులు ఇచ్చినట్టు చేసి ఆ అక్రమ భవన నిర్మాణం చేపడుతున్న శోభ ఆప్టికల్స్ యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి, అదేవిధంగా రాష్ట్ర హై కోర్టు ఇచ్చిన ఉత్తర్వ్యులను సైతం లెక్కచేయని శోభ ఆప్టికల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని,ఆ అక్రమ భవన నిర్మాణాన్ని నిలిపివేసి ఆ భవనాన్ని కూల్చివేయాలని సవాలు చేస్తూ తెలంగాణ హై కోర్టులో ఆ సామాన్యుడు బుధవారం నాడు కేసు నమోదు చేసినట్టు "మన ప్రజాపక్షం" దినపత్రిక ప్రతినిధికి తెలిపారు.

సౌత్ నటిననే వివక్ష చూపారు

ప్రముఖ నటి రెజీనా కసాండ్రా బాలీవుడ్‌పై, ముఖ్యంగా దర్శక నిర్మాత కరణ్ జోహార్‌కు చెందిన ధర్మ ప్రొడక్షన్స్‌పై సంచలన ఆరోపణలు చేశారు. తాను నటించిన 'కేసరి చాప్టర్ 2' సినిమా ప్రమోషన్లలో తనను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని, దక్షిణాది నటిని కావడం వల్లే ఈ వివక్ష ఎదురైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు భారత సినీ పరిశ్రమలో 'నార్త్ వర్సెస్ సౌత్' చర్చను మరోసారి రాజేశాయి.అక్షయ్ కుమార్ హీరోగా నటించిన 'కేసరి 2'లో ఆయన భార్యగా కీలక పాత్ర పోషించినప్పటికీ, ప్రమోషన్ల సమయంలో తన పేరును తొలగించారని రెజీనా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. "నాపై చిత్రీకరించిన పాటను విడుదల చేసి, సోషల్ మీడియాలో కనీసం ట్యాగ్ కూడా చేయలేదు. నేను సౌత్ ఇండియన్ నటిని కావడం వల్లే ఇలా చేశారా?" అని ఆమె ప్రశ్నించారు.ఇటీవల సౌత్ సినిమాలపై జాన్వీ కపూర్, రాధికా ఆప్టే చేసిన వ్యాఖ్యలపైనా ఆమె తీవ్రంగా స్పందించారు. ఉత్తరాది నటులు ఇలా బహిరంగంగా మాట్లాడటం వల్ల అనవసరంగా నార్త్-సౌత్ విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. "ఒకవేళ సౌత్ సినిమాలలో పనిచేయడం ఇబ్బందిగా అనిపిస్తే, ఆ ప్రాజెక్ట్‌ల నుంచి బయటకు వెళ్లిపోవాలి. అంతేకానీ తర్వాత దాని గురించి మాట్లాడటం సరికాదు" అని ఆమె సూటిగా అన్నారు.బాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాన్ని, తోటి నటుల వ్యాఖ్యలను ముడిపెడుతూ రెజీనా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే, రెజీనా ఆరోపణలపై ఇప్పటివరకు ధర్మ ప్రొడక్షన్స్ గానీ, కరణ్ జోహార్ గానీ స్పందించలేదు.



ఐపీఎల్ ట్రేడింగ్: సీఎస్‌కే, ఎస్‌ఆర్‌హెచ్ మధ్య మెగా డీల్.. సగం ధరకే లివింగ్‌స్టోన్ చెన్నై గూటికి!



ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండోలో ఒక భారీ ఒప్పందం కుదిరింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఫ్రాంచైజీల మధ్య పలువురు కీలక ఆటగాళ్లు చేతులు మారారు. ఈ మెగా ట్రేడ్‌లో భాగంగా, ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ చెన్నై జట్టులోకి రాగా, భారత లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఖలీల్ అహ్మద్, ఆసీస్ పేసర్ నాథన్ ఎల్లిస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ గూటికి చేరారు.ఈ ఒప్పందంలో అత్యంత కీలకమైన అంశం లివింగ్‌స్టోన్ బదిలీ. గతంలో ఎస్‌ఆర్‌హెచ్ అతడిని రూ. 13 కోట్లకు కొనుగోలు చేయగా, ఇప్పుడు చెన్నై సగాని కన్నా తక్కువ ధరకు, అంటే కేవలం రూ. 6 కోట్లకు సొంతం చేసుకుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో లివింగ్‌స్టోన్ కేవలం రెండు మ్యాచ్‌లే ఆడి 15 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఇక, గాయం కారణంగా గత సీజన్‌కు దూరమైన జాక్ ఎడ్వర్డ్స్‌ను సీఎస్‌కే అతని ప్రస్తుత ఫీజు రూ. 3 కోట్లతో జట్టులోకి తీసుకుంది. ఈ ఇద్దరు ఓవర్సీస్ ఆల్‌రౌండర్ల చేరికతో చెన్నై జట్టు సమతూకం పెంచుకుంది.మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసుకుంది. గతంలో 2018 నుంచి 2021 వరకు ఎస్‌ఆర్‌హెచ్‌కే ప్రాతినిధ్యం వహించిన ఖలీల్ అహ్మద్, తన ప్రస్తుత ఫీజు రూ. 4.8 కోట్లతో తిరిగి సొంత జట్టులోకి వచ్చాడు. ఐపీఎల్ 2025లో సీఎస్‌కే తరఫున 14 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసిన ఖలీల్, 2026లో గాయం కారణంగా ఐదు మ్యాచ్‌లకే పరిమితమయ్యాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా పేరున్న నాథన్ ఎల్లిస్ రూ. 2 కోట్ల ఫీజుతో హైదరాబాద్ జట్టులోకి చేరాడు. అతను కూడా గత సీజన్‌లో గాయం కారణంగా ఆడలేదు.ప్రస్తుత ట్రేడింగ్ విండోలో ఇది మూడో పెద్ద డీల్. ఇప్పటికే లక్నో నుంచి రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ తిరిగి తీసుకోగా, కుల్దీప్ యాదవ్‌ను వదులుకుంది. అలాగే, ఢిల్లీ నుంచి టి. నటరాజన్ తిరిగి ఎస్‌ఆర్‌హెచ్‌లోకి రాగా, బదులుగా జీషాన్ అన్సారీ ఢిల్లీకి మారిన సంగతి తెలిసిందే.

SPORTS

బాబర్ ఆజంతో ఇబ్బంది లేదు..
అతడి అభిమానులే విషపూరితం: అజామ్ ఖాన్

పాకిస్తాన్ వికెట్ కీపర్ బ్యాటర్ అజామ్ ఖాన్, తమ దేశ క్రికెట్ అభిమానుల ప్రవర్తనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. సోషల్ మీడియాలో తనకు ఎదురైన దారుణమైన బెదిరింపుల గురించి బయటపెడుతూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా స్టార్ ఆటగాడు బాబర్ ఆజం అభిమానుల నుంచి తనకు ప్రాణహాని స్థాయిలో సందేశాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇటీవల ఓ క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన అజామ్ ఖాన్, ఐర్లాండ్‌తో జరిగిన ఒక అంతర్జాతీయ మ్యాచ్ సందర్భంగా జరిగిన సంఘటనను గుర్తుచేసుకున్నాడు. "ఆ మ్యాచ్‌లో నేను, బాబర్ ఆజం బ్యాటింగ్ చేస్తున్నాం. అతను అప్పటికే 75 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. జట్టు గెలవడానికి 40 పరుగులు అవసరం. ఆ సమయంలో నా ఇన్‌స్టాగ్రామ్ ఫోటో కింద ఒక వ్యక్తి కామెంట్ చేశాడు. 'ఒకవేళ నువ్వు బాబర్ సెంచరీని అడ్డుకుంటే, మీ అమ్మ చనిపోతుంది, మీ నాన్నకు క్యాన్సర్ వస్తుంది' అని అందులో రాశాడు. ఇలాంటి మాటలు అనాల్సిన అవసరం ఏంటి?" అని అజామ్ ఖాన్ ఆవేదన చెందాడు. "మా క్రికెటర్లకు చదువుకోని అభిమానులు ఉన్నారు. బాబర్ తో, బాబర్ ఆటతో ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ అతని ఫ్యాన్‌బేస్ చాలా విషపూరితమైనది" అని ఘాటుగా విమర్శించాడు.ఇదే సమయంలో, 2024 టీ20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్ వైఫల్యానికి తన ఫిట్‌నెస్‌ను కారణంగా చూపుతూ విమర్శించడం పట్ల కూడా అజామ్ ఖాన్ మండిపడ్డాడు. "2024 ప్రపంచకప్‌లో జరిగిన ప్రతిదానికీ నన్నే నిందించారు. నేను ఆడింది ఒక్క మ్యాచే, ఎదుర్కొన్నది ఒక్క బంతే. మొత్తం ప్రపంచకప్ వైఫల్యానికి నన్నెలా బాధ్యుడిని చేస్తారు? జట్టులోని అత్యంత ఫిట్ ప్లేయర్లు కూడా ఏమీ చేయలేకపోయారు. కనీసం 120 పరుగులు కూడా ఛేదించలేకపోయారు. అలాంటిది మీరు ఫిట్‌నెస్ గురించి ఎలా మాట్లాడతారు?" అని ప్రశ్నించాడు.టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్తాన్, భారత్‌పై 120 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక ఓటమిపాలైంది. అంతకుముందు అమెరికాతోనూ ఓడిపోయింది. ఆ టోర్నీ గ్రూప్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆ ప్రపంచకప్ తర్వాత అజామ్ ఖాన్ మళ్లీ పాకిస్తాన్ జట్టుకు ఆడలేదు. ప్రస్తుతం అతను కెనడాలో జరుగుతున్న జీటీ20 లీగ్‌లో ఆడుతున్నప్పటికీ, జాతీయ జట్టులోకి అతని పునరాగమనం ఇప్పట్లో కష్టమేనని తెలుస్తోంది.



ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో రిటైర్.. 23 ఏళ్ల ప్రస్థానానికి ముగింపు

ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. పోర్చుగల్ జాతీయ జట్టు తరఫున తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించాడు. 23 ఏళ్ల పాటు సాగిన ప్రస్థానానికి వీడ్కోలు చెబుతూ సోషల్ మీడియాలో భావోద్వేగ వీడియోను పంచుకున్నాడు. పోర్చుగల్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా, అత్యధిక గోల్స్ చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డులు సృష్టించిన 41 ఏళ్ల రొనాల్డో.. ఇకపై జాతీయ జట్టు తరఫున మైదానంలో కనిపించడు. తనకు ఎంతో ప్రత్యేకమైన 7వ నంబర్ జెర్సీని తర్వాతి తరం ఆటగాడికి అందించనున్నట్లు వెల్లడించాడు."జాతీయ జట్టు తరఫున మైదానంలో నా ప్రయాణం నేటితో ముగుస్తోంది. నేను సాగించిన ప్రస్థానం పట్ల గర్వంగా ఉంది. పోర్చుగల్ కోసం నా శక్తినంతా ధారపోశాననే సంతృప్తితో వీడ్కోలు చెబుతున్నా" అని రొనాల్డో తన సందేశంలో పేర్కొన్నాడు. అభిమానులు, కుటుంబ సభ్యులు, తనతో కలిసి ఆడిన సహచరులకు కృతజ్ఞతలు తెలిపాడు. 7వ నంబర్ జెర్సీ ఇక మరొకరి సొంతమైనా.. దానిని ధరించిన గర్వం తనకు ఎప్పటికీ ఉంటుందని చెప్పాడు.

కోచ్‌తో వివాదం.. చివరి రోజుల్లో కలకలం

రొనాల్డో అంతర్జాతీయ కెరీర్ ముగింపు ప్రకటనకు ముందు పోర్చుగల్ జట్టులో పరిణామాలు చర్చనీయాంశమయ్యాయి. ప్రధాన కోచ్ జార్జ్ జీసస్‌తో అతడికి విభేదాలు తలెత్తాయి. సెప్టెంబర్ 27న నార్వేతో జరిగిన నేషన్స్ లీగ్ మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1తో గెలిచినా.. రొనాల్డోకు ఒక్క నిమిషం కూడా ఆడే అవకాశం దక్కలేదు. ఫిట్‌నెస్ నిర్వహణలో భాగంగా తనకు విశ్రాంతి ఇస్తారని తొలుత చెప్పారని, ఆ తర్వాత నార్వేతో మ్యాచ్‌లో సుమారు 30 నిమిషాలు ఆడిస్తానని కోచ్ హామీ ఇచ్చాడని రొనాల్డో వెల్లడించాడు. విరామ సమయంలో వార్మప్ చేసినా మైదానంలోకి దిగే అవకాశం రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశాడు.మ్యాచ్ తర్వాత మీడియాకు పరిస్థితిని వివరిస్తానని కోచ్ తనతో అంగీకరించిన విషయానికి భిన్నంగా మాట్లాడాడని రొనాల్డో ఆరోపించాడు. అయితే జట్టును ఎంపిక చేసే బాధ్యత తనదేనని జీసస్ స్పష్టం చేశారు. ఈ వివాదం నేపథ్యంలో డెన్మార్క్‌తో మ్యాచ్‌కు ముందు కోపెన్‌హేగన్‌లోని జట్టు శిబిరం నుంచి రొనాల్డో వెళ్లిపోయాడు. దీనిపై పోర్చుగల్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. అనంతరం తన నిర్ణయం తప్పేనని అంగీకరించిన రొనాల్డో.. సహచర ఆటగాళ్లు, అభిమానులకు క్షమాపణలు చెప్పాడు.ఈ ఘటనపై పోర్చుగల్ ఫుట్‌బాల్ సమాఖ్య అతడికి 30 రోజుల సస్పెన్షన్‌తో పాటు 255 యూరోల జరిమానా విధించింది. అయితే ఆ శిక్షను వెనక్కి తీసుకోవడంతో తర్వాతి మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉండే అవకాశం లభించింది. 2026 ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకాలని గతంలో భావించిన రొనాల్డో.. సమాఖ్య అధ్యక్షుడు పెడ్రో ప్రోయెంకా సూచనతో ఆ నిర్ణయాన్ని పునరాలోచించినట్లు కథనంలో పేర్కొన్నారు.

రొనాల్డో రికార్డుల ప్రస్థానం

2003 ఆగస్టులో కజకిస్థాన్‌తో మ్యాచ్ ద్వారా పోర్చుగల్ జట్టులోకి అడుగుపెట్టిన రొనాల్డో.. ఆ మరుసటి ఏడాదే యూరో 2004 ఫైనల్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో గ్రీస్ చేతిలో పోర్చుగల్ ఓడిపోయినా.. జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. 2006 ప్రపంచకప్, 2012 యూరో కప్‌లలో పోర్చుగల్ సెమీఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు.2016 యూరో కప్ ఫైనల్‌లో ఫ్రాన్స్‌తో తలపడిన సమయంలో గాయంతో తొలి అర్ధభాగంలోనే రొనాల్డో మైదానం వీడాడు. అయినప్పటికీ పక్కన నిలబడి సహచరులను ఉత్సాహపరిచాడు. అదనపు సమయంలో ఎడెర్ చేసిన గోల్‌తో పోర్చుగల్ తొలి యూరో కప్ టైటిల్‌ను అందుకుంది. 2019లో స్విట్జర్లాండ్‌పై సెమీఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించి నేషన్స్ లీగ్ తొలి టైటిల్ గెలవడంలోనూ రొనాల్డో కీలక పాత్ర పోషించాడు. 2025లో స్పెయిన్‌తో ఫైనల్‌లోనూ గోల్ చేసి రెండోసారి నేషన్స్ లీగ్ విజేతగా నిలిచిన జట్టులో భాగమయ్యాడు.పోర్చుగల్ తరఫున 234 మ్యాచ్‌లు ఆడి 146 గోల్స్ చేసిన రొనాల్డో.. పురుషుల అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ఈ రెండు విభాగాల్లోనూ ప్రపంచ రికార్డులు నెలకొల్పాడు. 2026 ప్రపంచకప్‌లో ఆరు వేర్వేరు టోర్నీల్లో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా మరో ఘనత సాధించాడు. యూరో కప్ చరిత్రలో అత్యధికంగా 14 గోల్స్, 30 మ్యాచ్‌లు ఆడిన రికార్డులు కూడా అతడి పేరిటే ఉన్నాయి.

అందని ప్రపంచకప్ కల

రొనాల్డో కెరీర్‌లో ఎన్నో విజయాలు ఉన్నా.. ఫిఫా ప్రపంచకప్ మాత్రం అందని కలగానే మిగిలిపోయింది. 2006లో పోర్చుగల్ సెమీఫైనల్ చేరడమే అతడి కెరీర్‌లో ఆ టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన. 2022లో మొరాకో చేతిలో క్వార్టర్ ఫైనల్లో ఓటమి, 2026లో స్పెయిన్ చేతిలో ప్రిక్వార్టర్ ఫైనల్లో పరాజయం అతడికి చేదు జ్ఞాపకాలుగా మిగిలాయి.అంతర్జాతీయ



కెరీర్‌కు ముగింపు పలికినా.. క్లబ్ ఫుట్‌బాల్‌లో రొనాల్డో ప్రయాణం కొనసాగనుంది. అల్ నసర్ తరఫున ఆడుతున్న అతడు కెరీర్‌లో 1,000 గోల్స్ మైలురాయికి చేరువలో ఉన్నాడు. తాజా లెక్కల ప్రకారం అతడి మొత్తం గోల్స్ సంఖ్య 979. పోర్చుగల్ జట్టుకు 234 మ్యాచ్‌లు, 146 గోల్స్, ఒక యూరో కప్, రెండు నేషన్స్ లీగ్ టైటిళ్లు అందించిన రొనాల్డో వారసత్వాన్ని మరో ఆటగాడు భర్తీ చేయడం అంత సులభం కాదు.